

ESTD : 1999

విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా

సోమవారం నవంబర్ 23,2026 పేజీలు 08

శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యం : ఎస్పీ

కల్వకుర్తి రూరల్: పోలీసు సిబ్బంది శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా పనిచేయాలని ఎస్పీ డా.సంగ్రామ్ సింగ్‌జీ పాటిల్ అన్నారు. గురువారం కల్వకుర్తి డీఎస్పీ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయం పరిసరాలను పరిశీలించి, పరిశుభ్రత పాటించాలని సూచించారు. అనంతరం పోలీసు అధికారులతో సమావేశమై మాట్లాడారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులకు ప్రశాంతమైన వాతావరణం కల్పించాలని.. వారు ఇచ్చే ప్రతి ఫిర్యాదులపై పారదర్శకంగా విచారణ జరిపి న్యాయం జరిగేలా చూడాలన్నారు. డయల్ 112కు వచ్చే కాల్స్‌కు సత్వరం స్పందించి.. బాధితులకు సకాలంలో సహాయం అందించాలని బ్లూ కోల్ట్స్ సిబ్బందికి ఎస్పీ సూచించారు. రౌడీ షీటర్ల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలన్నారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్లు తమ పరిధిలోని గ్రామాల ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ.. సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అలాగే ఎలాంటి కేసులు పెండింగ్‌లో లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. ఆయన వెంట డీఎస్పీ సాయి వెంకట్‌రెడ్డి, సీఐ భీంకుమార్, ఎస్ఐలు రమాదేవి, కురుమూర్తి ఉన్నారు.

మల్కాపూర్ ఆలయ పునర్నిర్మాణానికి రూ. 2.50 లక్షల విరాళం

పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న టీపీసీసీ కార్యదర్శి చిట్టెం అభిజయ్ రెడ్డి

.ఆలయ అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ

కోయిలకొండ, నవంబర్ 22 విజన్ ఆంధ్ర:



రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని మహిళ మృతి.. మానవత్వంతో స్పందించిన వెన్నచేడ్ సర్పంచ్

మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం నవంబర్ 22 (విజన్ ఆంధ్ర)

ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన ప్రజాసేవ అని చాటిచెప్పిన సర్పంచ్ గుర్రాల నవనీత చెన్నయ్య.



గండీడ్ మండలం పరిధిలోని జానంపల్లి సమీపంలో మహబూబ్‌నగర్--తాండూర్ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని మహిళ మృతిచెందిన విషయం తెలుసుకున్న వెన్నచేడ్ గ్రామ సర్పంచ్ గుర్రాల నవనీత చెన్నయ్య వెంటనే స్పందించారు. ప్రమాదంలో మహిళ మృతిచెందిన విషయం తెలిసిన వెంటనే మానవతా దృక్పథంతో ముందుకొచ్చి అవసరమైన సహాయ చర్యలు చేపట్టారు.ఈ ఘటనపై వెంటనే మహమ్మదాబాద్ పోలీసులకు సమాచారం అందించడంతో పాటు, మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించేందుకు అవసరమైన వాహనాన్ని ఏర్పాటు చేశారు. పోలీసుల సహకారంతో మృతదేహాన్ని మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే ప్రక్రియలో తనవంతు బాధ్యతను నిర్వర్తించారు.మృతురాలు ఎవరు? ఏ ప్రాంతానికి చెందినవారు? అనే వివరాలు తెలియని పరిస్థితుల్లోనూ కనీస మానవతా విలువలకు ప్రాధాన్యతనిస్తూ స్పందించడం పలువురి ప్రశంసలు అందుకుంటోంది.ప్రజాప్రతినిధి అంటే కేవలం పదవిని అలంకరించడం మాత్రమే కాదు.. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం, కష్టసమయంలో మానవత్వంతో స్పందించడం నిజమైన నాయకత్వ లక్షణం. ఈ ఘటన ద్వారా సర్పంచ్ గుర్రాల నవనీత చెన్నయ్య తన సేవాభావాన్ని చాటుకున్నారు.

పదవులు తాత్కాలికం.. కానీ మనం చూపించే మానవత్వం, చేసే సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి. సర్పంచ్ చేసిన ఈ మానవీయ సహాయాన్ని గ్రామస్థులు అభినందిస్తున్నారు.

జాతీయ స్థాయి పర్యావరణ సదస్సులో నాగర్‌కర్నూల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

మండలం నాగర్ కర్నూల్

జిల్లా నాగర్ కర్నూల్

నవంబర్ 22 (విజన్ ఆంధ్ర న్యూస్)



జాతీయ స్థాయి పర్యావరణ సదస్సులో నాగర్‌కర్నూల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ చాటారు. 13వ ప్యూర్ ఎర్త్ ఎన్విరాన్‌మెంట్ కాన్ఫరెన్స్‌లో నాలుగు బహుమతులు కైవసం చేసుకుని జిల్లా ఖ్యాతిని పెంచారు.ఈ సదస్సులో రెండు ప్రథమ బహుమతులు, రెండు ద్వితీయ బహుమతులు సాధించినట్లు కళాశాల వర్గాలు తెలిపాయి. పర్యావరణ అంశాలపై పరిశోధనా పత్రాలు సమర్పించి విద్యార్థులు తమ ప్రతిభను చాటారు.తహురా ఇరమ్, సింధుప్రీతికి ప్రథమ బహుమతులు లభించాయి. సానియా, మధియాకు ద్వితీయ బహుమతులు వచ్చాయి. వాతావరణ మార్పులు, ప్లాస్టిక్ కాలుష్యం, పారిశుద్ధ్యం, వ్యవసాయ రసాయనాలపై వారు పరిశోధనలు చేసి పత్రాలు సమర్పించారు.విద్యార్థుల విజయంపై కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. గీతాంజలి హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులను అభినందించిన వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.పరిశోధనకు మార్గదర్శకత్వం వహించిన డా. రాత్లావత్ కృష్ణ, బిల్కిస్ ఆరా బేగంలను ప్రిన్సిపాల్ ప్రశంసించారు. విద్యార్థుల కృషి, అధ్యాపకుల మార్గదర్శకత్వం వల్లే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు.

పిల్లలపై లైంగిక నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

పోక్సో చట్టంపై ప్రజలకు అవగాహన అవసరం

జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

నారాయణపేట , నవంబర్ 22(విజన్ ఆంధ్ర)

చిన్నారులపై జరిగే లైంగిక వేధింపులు, లైంగిక దాడులను అరికట్టి, వారికి రక్షణ కల్పించేందుకు ఫోక్సో చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పిల్లల భద్రత కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యాసంస్థలు, సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. పేజి 2లో

నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్ల మూసివేత

ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఏ. శ్రీనివాసులు

కోయిల్‌కొండ నవంబర్ 22 విజన్ ఆంధ్ర



కోయిల్‌కొండలో శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఏ. శ్రీనివాసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఎనిమిది ప్రథమ చికిత్స కేంద్రాలు, రిజిస్టర్ చేసుకోకుండా నిర్వహిస్తున్న ఒక ఆసుపత్రి, నాలుగు డయాగ్నస్టిక్ సెంటర్లను మూసివేశారు. రిజిస్టర్ అయిన రెండు ఆసుపత్రుల్లోనూ తనిఖీలు నిర్వహించారు.

అర్హత ఉన్న వారు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా క్లినిక్‌లు, ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్లు నిర్వహించాలని శ్రీనివాసులు ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించకపోతే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో ఎవరూ అర్హతకు మించి వైద్యం చేయరాదని, అధిక మొత్తంలో యాంటీబయోటిక్స్ వాడటం వల్ల వ్యాధినిరోధక శక్తి నశించి పలు ఇతర సమస్యలకు దారితీస్తుందని అన్నారు. అర్హత ఉన్న వైద్యుల చేతనే చికిత్స చేయించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా లెప్రసీ ప్రోగ్రామ్ అధికారి డా. రాజు నాయక్, జిల్లా మాస్ మీడియా అధికారి జి. నరసింహారెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్లు హనుమంతు, సిద్ధిక్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో తైక్వాండో విద్యార్థి ప్రజ్ఞకు గోల్డ్ మెడల్

జిల్లా నాగర్ కర్నూల్

నవంబర్ 22(విజన్ ఆంధ్ర న్యూస్)



జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో నాగర్ కర్నూల్ కు చెందిన తైక్వాండో విద్యార్థి ప్రజ్ఞ ఘన విజయం సాధించింది. లాంగ్ జంప్ విభాగంలో ప్రతిభ చాటి గోల్డ్ మెడల్ కైవసం చేసుకుంది. కల్వకుర్తి జెడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల మైదానంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రజ్ఞ ఈ విజయాన్ని సాధించింది. పలు పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులతో పోటీపడి, అద్భుత ప్రదర్శనతో ప్రథమ స్థానంలో నిలిచింది.ప్రజ్ఞ విజయంపై జిల్లా తైక్వాండో అధ్యక్షుడు డాక్టర్ తెప్ప శ్రీను, జనరల్ సెక్రటరీ రవికుమార్, ట్రెజరర్ మాస్టర్ స్వాతి హర్షం వ్యక్తం చేశారు. ప్రజ్ఞను అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.తైక్వాండోలో శిక్షణ పొందుతూనే అథ్లెటిక్స్ లో కూడా ప్రతిభ చాటడం గర్వకారణమని వారు పేర్కొన్నారు. ప్రజ్ఞ కృషి, పట్టుదల ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని తెలిపారు.

పిల్లలపై లైంగిక నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి..)

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ18 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న బాలబాలికలపై జరిగే లైంగిక వేధింపులు, లైంగిక దాడులు, అసభ్యంగా తాకడం, లైంగిక ఉద్దేశంతో అనుచితంగా ప్రవర్తించడం, అశ్లీల చిత్రాలు లేదా వీడియోలు చూపించడం వంటి నేరాలను అరికట్టేందుకు పోక్సో చట్టం అమల్లో ఉందని తెలిపారు. ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

తల్లిదండ్రులు తమ పిల్లలతో స్నేహపూర్వకంగా ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవాలని, పిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ మధ్య తేడాను చిన్న వయస్సు నుంచే వివరించాలని సూచించారు. ఎవరైనా అనుచితంగా ప్రవర్తించినా, అసభ్యంగా తాకినా, బెదిరించినా భయపడకుండా తల్లిదండ్రులకు లేదా నమ్మకమైన పెద్దలకు చెప్పేలా పిల్లలకు ధైర్యం కల్పించాలన్నారు. అపరిచితులు ఇచ్చే బహుమతులు, చాక్లెట్లు స్వీకరించకూడదని, ఎవరైనా రహస్యంగా ఉంచాలని ఒత్తిడి చేసినా వెంటనే కుటుంబ



సభ్యులకు తెలియజేయాలని పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు.

అదేవిధంగా సోషల్ మీడియా, ఆన్‌లైన్ గేమ్స్ ద్వారా పరిచయమయ్యే అపరిచితులతో వ్యక్తిగత వివరాలు, ఫొటోలు, వీడియోలు పంచుకోరాదని, అనుమానాస్పద సందేశాలు లేదా వేధింపులు ఎదురైతే వెంటనే పెద్దలకు తెలియజేయాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, పిల్లలు తమ సమస్యలను స్వేచ్ఛగా చెప్పుకునేలా భద్రమైన వాతావరణాన్ని కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

పిల్లలపై లైంగిక వేధింపుల విషయం తెలిసినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, బాధిత చిన్నారులను నిందించకుండా వారికి అండగా నిలవాలని ఎస్పీ కోరారు. బాధితుల పేర్లు, ఫొటోలు, చిరునామా, పాఠశాల వివరాలు వంటి గుర్తింపును వెల్లడించే సమాచారాన్ని సోషల్ మీడియాలో ప్రచారం చేయకూడదని, వారి గోప్యతను కాపాడాలని తెలిపారు.

ఎక్కడైనా చిన్నారులపై లైంగిక వేధింపులు లేదా దాడులు జరుగుతున్నట్లు తెలిసినా, బాధితులు సహాయం కోరినా వెంటనే పోలీసులకు లేదా అత్యవసర పోలీస్ సహాయ నంబర్ 112కు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. చిన్నారులకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడం, వారి హక్కులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు.

చిన్నారుల భద్రత మనందరి బాధ్యత -- బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.

వడివడిగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు...

మంత్రి వాకిటి శ్రీహరి పర్యవేక్షణలో అతి త్వరలో పూర్తి...

మక్తల్ నవంబర్ 22 (విజన్ ఆంధ్ర)



మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో దాదాపు 230 కోట్ల రూపాయల నిధులతో చేపడుతున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నాయి. మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి పర్యవేక్షణలో పనులు వేగంగా సాగుతుండగా... అతి త్వరలో పూర్తి చేసుకుని, వచ్చే విద్యా సంవత్సరం నుంచే తరగతులు ప్రారంభం అయ్యేలా చర్యలు చేపట్టనున్నారు. అందులో భాగంగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ అల్వాల్ రవికుమార్, నాయకులు కల్వాల్ గోవర్ధన్... పనులు పర్యవేక్షించారు.మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ప్రత్యేక చొరవ తీసుకొని, రాష్ట్రంలోనే అత్యంత వేగంగా అనుమతులు తీసుకు రావడమే కాకుండా, పనులను సైతం సకాలంలో పూర్తి చేసి, వచ్చే విద్యా సంవత్సరం నుంచే వేలాది మంది విద్యార్థులకు నాణ్యమైన చదువును ఒకే చోట చదువుకునేలా చర్యలు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా మక్తల్ నియోజకవర్గంలో విద్యా రంగ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్న మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని విద్యా సంస్థల పనులు సైతం ప్రారంభించి.. మక్తల్ ను ఎడ్యుకేషనల్ హబ్ గా మార్చేందుకు మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి కృషి చేస్తున్నారని కొనియాడారు. మంత్రి వాకిటి శ్రీహరి కి ప్రతి ఒక్కరూ అండగా నిలిచి, నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు.

పండుగల సాయన్న విగ్రహవిష్కరణ వాల్ పోస్టర్ విడుదల విజయవంతం చేసిన నాయకులు



మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలో తేది 24.11.2026 రోజు కొంరెడ్డి పల్లి, సల్కర్ పేట్, రెడ్డిపల్లి, వెన్నచెడ్, గండీడ్ మండల కేంద్రంలో తెలంగాణ రాబిన్ హుడ్ పండుగల సాయన్న గారి విగ్రహావిష్కరణ బహిరంగ సభ ఉంటుంది. దానికి సంబంధించిన వాల్ పోస్టర్స్ ఈరోజు గండీడ్ మండల కేంద్రంలో విడుదల చేయడం



జరిగింది కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొమిరె లక్ష్మయ్య, ఆశిరెడ్డిపల్లి కోటకొండ హర్షవర్ధన్, మండల జుఖ్షిం మాజీ చైర్మన్ గిరమోని లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు ూా రాములు, విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షులు గిరమోని అంజిలయ్య, సీనియర్ నాయకులు దోమ రామచంద్ర రెడ్డి,ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు బోయిని గోపాల్, ప్రధాన కార్యదర్శి ర్యాకం కేశవులు, దీష విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు దోమ వెంకటేష్,ఆశిరెడ్డి పల్లి చెవుల చంద్రయ్య, కోటకొండ చంద్రయ్య,



చెవుల వెంకటయ్య,కోటకొండ గోపాల్, మాజీ ఎంపిటిసి కటికె వెంకటేష్,ఉపాధ్యక్షులు సాలార్ నగర్ ఆంజనేయులు, ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య,గండీడ్ మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు హస్నబాద్ వెంకటయ్య,చెన్నయ్యపల్లి వెంకటయ్య, ఆంధ్రజ్యోతి నర్సింలు,టైగర్ రవీందర్, వెంకటయ్య, జంగంరెడ్డి పల్లి మాజీ సర్పంచ్ కోస్గి హనుమంతు, రెడ్డిపల్లి వెంకటయ్య, పిట్ల నారాయణ,కొమిరె శ్రీనివాస్, వేపూరి కేశవులు, చెన్నప్ప, బాబ్రీ, తదితరులు పాల్గొన్నారు.

మెగాబెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో కొత్తకోట విద్యార్థుల ప్రతిభ

కరాటే పేరెంట్స్ అసోసియేషన్ సభ్యుల ద్వారా బెల్ట్ సర్టిఫికెట్ అందజేత

కొత్తకోట నవంబర్ 22 (విజన్ ఆంధ్ర) :

కొత్తకోట: కొత్తకోట పట్టణ కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో గాడ్స్ ఆన్ వారియర్స్ షోటోఖాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో చీఫ్ ఎగ్జాం నియర్ అబ్దుల్ నబీ గారి సారిధ్యం లో నిర్వహించిన మెగా బెల్టు గ్రేడింగ్ టెస్టులో దాదాపు 100 మంది విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు విద్యార్థులు ఫిక్స్



కాంబినేషన్ పంచెస్ కిక్ బ్యాలెన్స్ వివిధ విభాగాలలో విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి విద్యార్థులకు కరాటే పేరెంట్స్ అసోసియేషన్ సభ్యులు చేతుల మీదుగా విద్యార్థులకు బెల్టు సర్టిఫికెట్ అందించడం జరిగింది ఎల్లో , ఆరెంజ్, గ్రీన్, బ్లూ, పర్పుల్, బ్రౌన్,బెల్టులు సాధించారు వీరిని ప్రముఖుల చేతుల మీదుగా బెల్ట్ సర్టిఫికెట్ అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ కరాటే మాస్టర్స్ జాఫర్ సాదిక్, జి హరీష్ యాదవ్, ఇంతియాజ్ ,అనిత రెడ్డి, మహబూబ్ , తదితరులు పాల్గొన్నారు శారీరకంగా ఎంతో దృఢత్వంతో ఉంటారని విద్యార్థులను అభినందించడం జరిగింది అని క్లబ్ ఫౌండర్ అబ్దుల్ నబీ తెలిపారు

గండీడుమండల పరిధిలోని వెన్నచెడు గ్రామంలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 101వ జన్మదిన వేడుకలు

మహబూబ్ నగర్ జిల్లా గండీడు

మండలం నవంబర్ 22 (విజన్ ఆంధ్ర)

2026 నవంబర్ 23న భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 101వ జయంతి వేడుకలు ప్రపంచవ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో జరగనున్నాయి. పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయంలో ప్రత్యేక ఆధ్యాత్మిక, భక్తి కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

వెన్నచెడు గ్రామం నందుఉదయం 5 గంటలకు ఓంకార సుప్రభాతం నగర సంకీర్తన, ఏడు గంటలకు అష్టోత్తర శతనామావళి పూజ, 9:30 గంటలకు పల్లకి సేవ(వేదం భజన)12:00 గంటలకు పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్ల పంపిణీ,1:00 గంటలకు మంగళ హారతి నారాయణ సేవ, సాయంత్రం 6 గంటలకు స్వామివారి



డోలారోహణ భజన మంగళ హారతిలి

ఈ సందర్భంగా లక్షలాది మంది భక్తులు ఆయనకు నివాళులర్పించనున్నారు.

సత్యసాయి బాబా భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన చూపిన సేవా మార్గం, ప్రేమతత్వం, మానవతా విలువలు ఎప్పటికీ సజీవంగా ఉంటాయి.

నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ సత్యసాయి బాబా బోధనలను ఆచరిస్తూ, పేదలకు సహాయం చేస్తూ, సమాజ సేవలో భాగస్వాములు కావాలి. మనిషిని ప్రేమించడం, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం, నిస్వార్థంగా సేవ చేయడం ద్వారానే ఆయనకు నిజమైన నివాళి అర్పించినవారమవుతాం.

మానవ సేవే మాధవ సేవ -- ప్రేమించండి, సేవించండి, అందరినీ ఆదరించండి.

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 101వ జయంతి సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. సమస్త లోకాః సుఖినో భవంతు.

మల్కాపూర్‌లో ఘనంగా శ్రీశ్రీశ్రీ ఆంజనేయస్వామి నూతన దేవాలయ ప్రారంభోత్సవం

హాజరైన నారాయణపేట తొలి శాసనసభ్యులు ఎన్. రాజేందర్ రెడ్డి

వేద మంత్రోచ్ఛారణల నడుమ ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

కోయిలకొండ, నవంబర్ 22 విజన్ ఆంధ్ర:

?కోయిలకొండ మండలం మల్కాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ ఆంజనేయస్వామి దేవాలయం మరియు ధ్వజస్తంభ ప్రారంభోత్సవ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకలకు నారాయణపేట జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ తొలి శాసనసభ్యులు ఎన్. రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.?ఆలయ అర్చకుల వేద మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల నడుమ నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఎన్. రాజేందర్ రెడ్డి పాల్గొని, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, పార్టీ నాయకులు ఆయనకు ఘనస్వాగతం పలికారు.?గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం



వెల్లివిరియాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆంజనేయస్వామిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువకులు, మహిళలు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

కొత్తకోట మున్సిపల్ కేంద్రంలో పలు వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి గారి సతీమణి శ్రీమతి ఆల మంజుల



కొత్తకోట నవంబర్ 22 (విజన్ ఆంధ్ర) :

కొత్తకోట : కొత్తకోట మండలం జేవీఆర్ కన్వెన్షన్ హాల్ లో కొత్తకోట మున్సిపాలిటీ కి చెందిన నాగరాల శ్రీనివాస్ రెడ్డి గారి కుమారుడు రిసెప్షన్కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.

అనంతరం

కొత్తకోట మండలం పామాపురం గ్రామంలో వార్డు



మెంబర్ రాధాకృష్ణ గారి కుతుర్ల పుట్టు చీర కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో జెడ్పి మాజీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, మాజీ జడ్పిటిసి పి విశ్వేశ్వర్ ,సిడిసి మాజీ చైర్మన్ బీసం చెన్నకేశవరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ ప్రశాంత్, మదనాపూర్ వెంకటయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు

హజరత్ ఖాజా మహమ్మద్ రుస్తుం అలీషా చిస్తీ ఉర్సు ఉత్సవాలు

ఉర్సు ఉత్సవాలకు ముస్తాబవుతున్న వట్టెం దర్గా

ఈనెల 29 నుంచి కొనసాగనున్న ఆధ్యాత్మిక సందడి

మండలం బిజినపల్లి,జిల్లా నాగర్ కర్నూల్నవంబర్ 22 (విజన్ ఆంధ్ర న్యూస్)



మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్న వట్టెం దర్గా ఉర్సు ఉత్సవాలకు సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. నాగర్ కర్నూలు జిల్లా బిజినపల్లి మండల పరిధిలోని వట్టెం గ్రామంలో కొలువుదీరిన హజరత్ ఖాజా మహమ్మద్ రుస్తుం అలీషా చిస్తీ మీర్జాయి ఖలందరి దర్గా వద్ద 8వ ఉర్సు ఉత్సవాల్లో భాగంగా మూడు రోజులపాటు కొనసాగే పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఈనెల 29వ తేదీ నుండి డిసెంబర్ 1వ తేదీ వరకు శ్రీ సదరుల్ మషాయిక్ హజరత్ హఫీజ్ ఓ ఖారి ఖాజా సయ్యద్ షా షర్ఫోద్దిన్ చిస్తీ మీర్జాయి కలందరి ఆధ్వర్యంలో ఉర్సు ఉత్సవాలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాల ఏర్పాట్లను దర్గా పీఠాధిపతి శ్రీ హజరత్ మహమ్మద్ ఖాజా అమీర్ అలీ చిస్తీ మీర్జాయి కలందరి (ఖాజా బాబా) ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.ప్రతి ఏటా జరిగే ఉర్సు ఉత్సవాల మాదిరిగానే ఈ ఏడాది కూడా హైదరాబాద్, మహబూబ్ నగర్, నల్గొండ, మిర్యాలగూడ, దేవరకొండ, అచ్చంపేట, కల్వకుర్తి, నాగర్ కర్నూల్, ఆమనగల్, సంగారెడ్డి, వనపర్తి తదితర ప్రాంతాల నుంచి వేలాదిమంది భక్తులు ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొని తమ మొక్కులను తీర్చుకోనున్నారు. మూడు రోజులపాటు జరిగే ఉర్సు ఉత్సవాలతో వట్టెం గ్రామమంతా ఆధ్యాత్మిక సందడి నెలకొననుంది.ఈ సందర్భంగా ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించేందుకు భక్తులందరూ అధిక సంఖ్యలో హాజరై సహకరించి విజయవంతం చేస్తూ స్వామివారి ఆశీర్వాదం పొందగలరని దర్గా నిర్వాహకులు కోరారు.దర్గాకు చేరుకోవడానికి నాగర్ కర్నూలు, జడ్చర్ల నుండి బస్సు సౌకర్యం కలదు.

మల్కాపూర్ ఆలయ పునర్నిర్మాణానికి రూ. 2.50 లక్షల విరాళం

(మొదటి పేజీ తరువాయి..)

శపునర్నిర్మించిన శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ ప్రారంభోత్సవం మరియు ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవానికి టీపీసీసీ కార్యదర్శి చిట్టెం అభిజయ్ రెడ్డి హాజరయ్యారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న ఆయనకు అర్చకులు, గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరం వేద పండితులు ఆయనకు వేదాశీర్వచనం అందజేశారు.ఈ సందర్భంగా చిట్టెం అభిజయ్ రెడ్డి స్వామివారి ఆలయ అభివృద్ధి కోసం తన వంతుగా రూ. 2,50,000 (రెండు లక్షల యాభై వేల రూపాయలు) విరాళాన్ని గ్రామ సర్పంచ్ రవి కుమార్‌కు అందజేశారు.??అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ ఆలయ అభివృద్ధిలో భాగస్వామి కావడం తన అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. భక్తులకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు తన వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని, ప్రజా సేవ కోసం తమ ఇంటి తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిట్ల శేఖర్, మాజీ అధ్యక్షులు జీన్గరి రవీందర్, గ్రామ సర్పంచ్ రవి కుమార్, ఉప సర్పంచ్ భగవంత్ రెడ్డి, నాయకులు పవన్ కుమార్, మనోజ్, రామస్వామి మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.